## ప్రశ్నపత్రాల లీకేజీ సూత్రదారులైన అధికారులను సస్పెండ్ చేయాలి

**షాబాద్, మార్చి 14, ప్రభాతవార్త :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నపత్రాల లీకేజీ సూత్రదా రులైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని బీజేవైఎం స్వచ్ఛ భారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నపత్రాల లీకేజీ విషయంలో కమిషన్ చైర్మెన్ జనార్ధన్‌రెడ్డిని వెంటన సస్పెండ్ చేయాలన్నారు. న్యాయబద్ధంగా నిరసన తెలుపుతే పోలీసులు అత్యుత్సాహంతో అరెస్టులు చేయడం దారుణమన్నారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు. బీజేవైఎం జిల్లా కార్యదర్శి కూతురు మహేందర్ తదితరులు ఉన్నారు.


నిరసన తెలుపుతున్న దృశ్యం





# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్ వార్త

## ఏయూలో విద్యార్థుల అభివృద్ధి కార్యక్రమం

**ఘట్‌కేసర్, మార్చి 14, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల అభివృద్ధి కార్యక్రమం ప్రారంభించారు. స్నాప్‌చాట్, డిఏఓ, ఐఎస్‌టిఇ అనుసంధానంతో కృత్రిమ విభాగం అనుబంధ వాస్తవికత అంశంపై కార్యక్రమం నిర్వహించారు. విభాగాధిపతి ఎ.మల్లికార్జున్‌రెడ్డి విచ్చేసి మాట్లాడారు. ఉపన్యాసకులు తనిష్క్ సత్తిరాజు హజరై మాట్లాడుతూ పలు అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఆచరణాత్మకమైన స్నాప్‌చాట్ ఫిల్టర్స్‌ను వివరించారు. అనుబంధవాస్తవికత నిపుణులు యంత్రఅభ్యాసంపై ఆయన వివరించారు. కార్యక్రమం సంచాలకులు ఎం.మాధవి, విద్యార్థుల సంచాలకులు చైతన్య, వంశీకృష్ణలు పాల్గొన్నారు. 250 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా నూతన విజ్ఞానం పెంపుకు విద్యార్థుల మేధస్సు మెరుగుపరచడంపై మల్లికార్జున్‌రెడ్డి వివరించారు. స్నాప్‌చాట్ ఫిల్లర్స్ ఏలా సృష్టించాలనే దానిపై తెలిపారు.

# మహేశ్వరం మాజీ తహసీల్దార్‌పై కేసు నమోదు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోనే మొట్ట మొదటి సారిగా తహసీల్దార్‌పై కేసు నమోదైన ఘటన మహేశ్వరంలో చోటు చేసుకుంది. వందల కోట్లు విలువైన 42 ఎకరాల ప్రభుత్వ భూమి ఈఐపిల్ ప్రైవేటు కంపెనీకి విక్రయించడంతో మాజీ తహసీల్దార్ ఆర్.పి జ్యోతి, జాయింట్ సబ్ రిజిస్టర్, ఈఐపిఎల్ కాన్స్‌ట్రక్షన్స్ యజమాని కొండపల్లి శ్రీధర్ రెడిలపై కోర్టులో కేసు నమోదు చేశారు. మహేశ్వరం మండల పరిధిలోని నాగారంలోని సర్వే నెంబర్ 181లోని 42 ఏకరాల ప్రభుత్వ భూమిని మాజీ తహసీల్దార్ అప్పనంగా ప్రైవేటు సంస్థకు అందజేశారని దస్తగిరి షరీఫ్ అనే వ్యక్తి కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు మహేశ్వరం సిఐ మధుసూదన్ 420,166 కింద మాజీ తహసీల్దార్ ఆర్.పి జ్యోతి, ఈఐపిఎల్ కాన్స్‌ట్రక్షన్స్ యజమాని కొండపల్లి శ్రీధర్ రెడిలపై కేసు నమోదు చేశారు. భూవివాదాలు కోర్టులో ఉన్నందున పహేశ్వరం పోలీసులు జోక్యం చేసుకోలేమని స్పష్టం చేశారు. ప్రస్తుత తహసీల్దార్ మహ్మద్ అలీ మాట్లాడుతూ నాగారంలోని సర్వే నెంబర్ 181లోని 42 ఏకరాల ప్రభుత్వ భూమిని ఇతరలకు రిజిస్ట్రేషన్ చేశానే విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.


కేసు వివరాలు మీడియాకు చూపిస్తున్న అడ్వకేట్స్

# బిఆర్ఎస్, బిజెపి నేతలను అడ్డుకున్న పోలీసులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** మహేశ్వరం మండలానికి విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి చేసిన అభివృద్ధిపై బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు దయ్యాల శ్రీనివాస్, బిజేవైఎం మండల అధ్యక్షులు వనంపల్లి శ్రవణ్‌లు ఇద్దరు చర్చకు రావాలలని సవాల్‌లు విసురుకున్నారు. దాంతో అంబేద్కర్ చౌరస్తా వద్దకు ఎవరిని రానివ్వకుండ మంగళవారం పోలీసులు అడ్డుకున్నారు.

పోలీసులు ముందస్తుగా బిఆర్ఎస్, బిజెపి నేతల ఇంటి వద్దకు వెళ్లి అరెస్టులు చేశారు. ఉదయం అంబేద్కర్ చౌరస్తా వద్దకు వస్తున్న ఇరు పార్టీల నేతలను అరెస్టులు చేసారు. బిఆర్ఎస్ నేతలను కందుకూరు పోలీస్ స్టేషన్‌కు, బిజెపి నేతలను పహాడిషరీఫ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సోంత పూచికత్తు మీద మధ్యాహ్నం విడుదల చేశారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏసిపి అంజయ్య, సిఐ మధుసూదన్, ఎస్ఐలు చర్యలు తీసుకున్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


నర్సరీని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య

# అభివృద్ధిలో ముందున్న తెలంగాణ రాష్ట్రం

**గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి పనులు దేశానికి ఆదర్శం**
**జాతీయ జీవనోపాధి మిషన్ ప్రతినిధుల ప్రశంస**

**కద్తాల్, మార్చి 14 ప్రభాతవార్త :** నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందుందని దీనికి ఉదాహరణ గ్రామీణ ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధి పనులే దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్ర నిలుస్తుందని చెప్పడంలో సందేహం లేదని జాతీయ జీవనోపాధి మిషన్ ప్రతినిధులు అన్నారు. మంగళవారం కద్తాల మండల కేంద్రం, గ్రామ పంచాయతీలో ఎన్ఐఆర్‌డిపిఆర్ రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో త్రిపుర, నాగాలాండ్, దాద్రానగర్, హవేలీ, తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక, డమన్ డయ్యు, రాష్ట్రాలకు చెందిన సంచాలకులు, గ్రామీణ అభివృద్ధి సంస్థ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారులు, జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు సందర్శించారు. గ్రామ పంచాయతీ పరిధిలో మహిళా సంఘాల ద్వారా అమలులో ఉన్న వ్యాపార వ్యవస్థలను పచ్చళ్ల తయారీ, మగ్గం పనులను పరిశీలించారు. మహిళలు ప్రభుత్వం ద్వారా లబ్ది పొందుతున్న అంశాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ పరిధిలోని అభివృద్ధి పనులు రైతువేదిక, పల్లెప్రకృతి వనం, వైకుంఠధామం, గ్రామ పంచాయతీ కార్యాలయాలను సందర్శించి గ్రామ పంచాయతీలో చేపట్టిన అభివృద్ధి పట్ల మహిళల అభివృద్ధికి తీసుకుంటున్న ప్రోత్సాహకాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. జాతీయ జీవనోపాధి మిషన్ ప్రతినిధులు ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని పరిశీలించి తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి అంశాలను వారి రాష్ట్రాలలో అమలయ్యే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. కద్తాల గ్రామ పంచాయతీ అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్న సర్పంచ్ గూడూరు లక్ష్మినరసింహారెడ్డి పాలకవర్గాన్ని అభినందించారు. కార్యక్రమంలో ఎన్ఐఆర్‌డిపిఆర్ కార్యక్రమ సంచాలకులు అరుణ జయమణి, డిప్యూటి సీఈఓ లకన్‌సింగ్, పిడిఆర్‌డిఎ కర్ణాకర్, బాలగణేష్, మనోహన్ కో నాయక్, సూరజ్ డెబ్బర్మా, మెర్నోతోషి, రమేష్‌భాయ్, కుర్‌హన్‌పటేల్, ఉపసర్పంచ్ రామకృష్ణ, వార్డు సభ్యులు నరెందర్‌రెడ్డి, మల్లయ్య, బిక్షపతి, మహేష్, అశోక్, లాయక్ అలీ, దీపికా యాదగిరిరెడ్డి, చంద్రయ్య, శ్రీను, గూడూరు భాస్కర్‌రెడ్డి, ఎంపిఓ మధుసూదనాచారి, కార్యదర్శి జగన్, సురేష్ పాల్గొన్నారు.



జాతీయ జీవనోపాధి మిషన్ ప్రతినిధులు జిల్లా ప్రాజెక్టును సందర్శించిన దృశ్యం

## హరితహారం మొక్కలు ఎండిపోకుండా చర్యలు చేపట్టాలి

**మేడ్చల్, మార్చి 14. ప్రభాతవార్త :** హరితహారం మొక్కలు వేసవిలో ఎండిపోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య తెలిపారు. మేడ్చల్ మున్సిపాలిటిలోని నర్సరీలను మంగళవారం అదనపు కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే సంవత్సరం వర్షాకాలంలో చేపట్టే హరితహారం కార్యక్రమానికి తగినన్ని మొక్కలు సమకూర్చుకునే విదంగా ఇప్పటి నుంచే ప్రణాళికలు చేపట్టాలని తెలిపారు. అదే విదంగాహరితహారంలో నాటిన మొక్కలు ఈ వేసవిలో ఎండిపోకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాములు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలపై వాట్సాప్ స్టేటస్‌లో అసభ్యకర పదజాలాన్ని పెట్టిన వ్యక్తి రిమాండ్

**పూడూరు, మార్చి 14, ప్రభాతవార్త :** ఇద్దరు మహిళలపై అసభ్యకర పదజాలంతో వాట్సాప్, స్టేటస్‌లో పెట్టిన యువకుడిని మంగళవారం రిమాండ్‌కు పంపిన సంఘటన పూడూరు మండలం చెన్‌గోముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. చెన్‌గోముల్ ఇంచార్జీ ఎస్ఐ కథనం ప్రకారం ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పూడూరు మండలం పరిధిలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన వర్యా ఉమ్లా (26) అనే యువకుడు అదేగ్రామానికి చెందిన కేతావత్ గణేష్ తల్లి, చెల్లెలిపై అవమాన పరిచే విధంగా తన వాట్సాప్, స్టేటస్‌లో అసభ్యకర పదజాలాన్ని పొందుపరిచాడు. ఇదే విధంగా గతంలోకూడా పొందు పరిచిన విషయాన్ని గమనించిన బాదిత మహిళల కుటుంబీకుల పిర్యాదు మేరకు వర్యా ఉమ్లాపై కేసు నమోదుచేసి రిమాండుకు పంపినట్లు ఎఐ తెలిపారు.

## రెచ్చిపోయిన దొంగలు

**-3 దుకాణాల్లో దోచేసిన దొంగలు**
**-ఫిర్యాదు అందలేదని చెప్పిన పోలీసులు**

**వికారాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** దొంగలు రోజు రోజుకు రెచ్చిపోతున్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో వరుస దొంగతనాలు జరుగుతుండటంతో పట్టణ ప్రజలు భయాంధోళనకు గురవుతున్నారు. సోమవారం ఓ ఇంట్లో చొరబడి దొంగలు నగదు, బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్ళారు. సోమవారం అర్ధరాత్రి పట్టణంలోని 3 వ్యాపార దుకాణాల్లో చొరబడి సామాగ్రి, నగదు దొంగిలించారు. పట్టణంలోని ఆలంపల్లి రోడ్డులోని సినీమాక్స్ థియేటర్ సమీపంలో గల లెనిన్ క్లబ్ బట్టల దుకాణంలో, కైరా ఉమెన్స్ వేర్ బట్టల దుకాణం, బస్టాండ్ సమీపంలోని క్రోంప్టన్ ఎల్రక్టానిక్ ట్రేడర్స్ షాపు లో సోమవారం అర్ధ రాత్రి దొంగలు పడ్డారు. దుకాణా షెట్టర్‌లను ధ్వంసం చేసి దుకాణాల్లోకి చొరబడి నగదు, సామాగ్రి ఎత్తుకెళ్ళినట్లు నిర్వాహకులు తెలిపారు. లెనిన్ క్లబ్ బట్టల దుకాణంలో రూ.లక్ష, కైరా ఉమెన్స్ వేర్ దుకాణంలో రూ. 1100 నగదు అపహరించినట్లు నిర్వాహకు లు తెలిపారు. ఈ విషయమై స్థానిక పోలీసు లకు సమాచారం అడుగగా, దొంగలు వీడియో ఫుటేజ్‌లు అందాయని, దొంగతానికి గురైన దుకాణ యజమానులు ఫిర్యాదు చేయలేదని స్థానిక పోలీసులు పేర్కొంటున్నారు.

# రాజీవ్ స్వగృహ ప్లాట్లు, గృహాల బహిరంగ వేలం

### ఆర్డీఓ అశోక్‌కుమార్

**తాండూరు, మార్చి 14, ప్రభాతవార్త :** యాలాల మండలం కోకట్ గ్రామ పరిధిలోని మనోహారటౌన్ షిప్‌లో గల రాజీవ్ స్వగృహా ఓపెన్ ప్లాటు, గృహాలకు సంబంధించి ఈ నెల 17, 18 తేదీలలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు తాండూరు ఆర్డీఓ అశోక్‌కుమార్ తెలిపారు. మంగళవారం తాండూరులోని ఎంపిడిఓ కార్యాలయంలో ప్రీ బిడ్డింగ్ రెండవ విడత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ అశోక్‌కుమార్ మాట్లాడుతూ.. రాజీవ్‌స్వగృహలో అప్రూవ్డ్ లేఅవుట్‌తో పాటు అన్ని సదుపాయాలతో ఎలాంటి సమస్యలు లేని 54గృహాలు, 14 ఓపెన్ ప్లాట్లను బహిరంగ వేలం వేయనున్నట్లు తెలిపారు. ఇందులో త్రాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ తదితర మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందని వివరించారు. 100గజాల నుండి 250 గజాల విస్తీర్ణంలో మద్యతరగతి ప్రజలకు ఉపయోగపడేవిధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఔత్సాహికులు వేలం పాటలో అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. వేలం పాటలో పాల్గొనదలిచిన వారు రూ.10వేల డీడి చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. ఈ వేలంలో ప్లాట్లు దక్కించుకున్న వారు ఒకే సారి డబ్బులు చెల్లిస్తే 2శాతం సబ్సిడీ అందించడం జరుగుతుందని తెలిపారు. లేదంటే 90రోజులలో మూడు వాయిదా పద్దతిలో డబ్బులు చెల్లించల్సి ఉంటుందని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తహసీల్దార్ చిన్నప్పలనాయుడు, ఎం పిడిఓ సుదర్శన్‌రెడ్డి, టిఎస్ఐఐసి జోనల్ మేనేజర్ శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ అశోక్‌కుమార్

# తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోండి

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 14, ప్రభాత వార్త:** వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అధికారులను కోరారు. పోచారం మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం చైర్మన్ అధ్యక్షతన హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులతో తాగునీటిపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రానున్న వేసవి కాలం దృష్టిలో పెట్టుకుని తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. మున్సిపాల్టిలో కృష్ణా తాగునీటిని సరఫరా చేయకున్న వేసిన నీటిబిల్లును రద్దు చేయాలని అధికారులను కోరారు. కృష్ణతాగునీటితో పాటు బోరుబావి

**మున్సిపల్ చైర్మన్ అధికారులకు సూచన**

నీళ్లు కలిసి సరఫరా చేయడంతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని తెలిపారు. ఈ విషయమై వాటర్ వర్క్స్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కంటి వెలుగు రెండో విడతలో పాల్గొన్న వైద్య సిబ్బంది, డాక్టర్లను మున్సిపల్ కార్యాలయంలో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బి. కొండల్ రెడ్డితో పాటు వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కమిషనర్ ఎ. సురేశ్, కౌన్సిలర్లు సింగిరెడ్డి సాయిరెడ్డి, గొంగళ్ల మహేశ్, చింతల రాజశేఖర్, మెట్టు బాల్‌రెడ్డి, బి. వెంకటేశ్ గౌడ్, బి. హరిప్రసాద్‌రావు, ఎస్. రవీందర్, మోటుపల్లి పోచమ్మ, నర్రీ ధనలక్ష్మి, బద్దం మమత, వాటర్ వర్క్స్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏఈ. నరేశ్, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎం. సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంటు బాలేశ్ తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కార్యాలయంలో తాగునీటి ఎద్దడిపై వాటర్ వర్క్స్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి తదితరులు.

# ఆర్‌పీల సేవలను గుర్తించి సత్కారం

**ఘట్‌కేసర్, మార్చి 14, ప్రభాతవార్త:** మున్సిపల్ పరిధిలో ఆర్‌పీలు అందిస్తున్న సేవలను గుర్తిస్తూ మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్ మంగళవారం సన్మానించారు. ఘట్‌కేసర్‌లోని డ్వాక్రా భవనంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ఆమె ఆర్‌పీలను శాలువాలతో సన్మానించారు. అత్యవసర రంగాల్లో మహిళలు తమ ప్రాణాలకు తెగించి సేవలందించారని ఆమె పేర్కొన్నారు. వార్డు కౌన్సిలర్ నస్రీన్‌సుల్తానా, బ్రాండ్ అంబాసిడర్ సిరాజ్, శానిటేషన్ ఇంచార్జ్ యోగేశ్, నాయకురాళ్లు శశిభేగం, ఆర్‌పీలు మాధవి, కన్యకుమారీ, సజ్జల, వినోద, సుజాత, లావణ్య, ఉమారాణి, అలివేల, పద్మ, రజిత తదితరులు పాల్గొన్నారు.


ఆర్‌పీలను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్


తిరుపతిలో బిఎస్ఎ అధ్యక్షులు రాధాకృష్ణ చేతుల మీదుగా ఎపిజె అబ్దుల్ కలాం జాతీయ స్థాయి అవార్డును అందుకుంటున్న మహ్మద్ రఫీ

## మంచన్‌పల్లి వాసికి జాతీయ స్థాయి అవార్డు

**పూడూరు, మార్చి 14, ప్రభాతవార్త :** సామాజిక సేవకు గుర్తింపుగా వికారాబాద్ జిల్లా పూడూరు మండలం వాసికి జాతీయ స్థాయి అవార్డు దక్కింది. మండలం పరిధిలోని మంచన్‌పల్లి గ్రామానికి చెందిన మహ్మద్ రఫీ ప్రజా సేవలో భాగంగా విద్యా, వైద్యంతోపాటు సామాజిక రంగంలో చేసిన సేవలకు గుర్తింపుగా 2023 సంవత్సరానికిగాను ఎపిజె అబ్దుల్ కలాం అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు ఈనెల 12వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 6వ జాతీయ కాన్ఫరెన్స్‌లో బిఎస్ఎ అధ్యక్షులు నల్లా రాధకృష్ణ, మల్లేష్‌గౌతమ్‌ల చేతులమీదుగా ఎపిజె అబ్దుల్ కలాం జాతీయ స్థాయి అవార్డును అందకున్నారు. ఈ సందర్భంగా ఆవార్డు గ్రహిత మహ్మద్ రఫీ మాట్లాడుతూ తాను ఈ అవార్డును అందుకోవడం చాలా సంతోషమన్నారు. ఈ అవార్డు వల్ల తనపై మరింత బాధ్యత పెరిగిందని, అవార్డును అందజేసిన బిఎస్ఎ సంస్థకు, తాను చేస్తున్న సేవకు సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వివరించారు. మహనీయుల అడుగుజాడల్లో నడుచుకొని గ్రామీణ ప్రాంతాల్లోని పేద వర్గాలకు విద్యా, వైద్యంతోపాటు సామాజిక రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తామని తెలిపారు.

## అందరూ బాగుండాలని దైవాన్ని ప్రార్థించాను

### రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్‌పటేల్


దర్గా ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్‌పటేల్

**యాలాల మార్చి 14, ప్రభాతవార్త :** యాలాల మండల పరిధిలోని బంమీదిపల్లి గ్రామంలో మంగళవారం జలాలుద్దీన్ సాహెబ్ దర్గా ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. భక్తుల ఆరాధ్య దైవంగా కొలిచే ఈ ప్రసిద్ది గాంచిన ఉర్సు ఉత్సవాలకు రాష్ట్ర బిసి కమీషన్ చైర్మన్ శుభప్రద్ పటేల్ హాజరయ్యారు. ఉర్సు ఉత్సవాలకు విచ్చేసిన ఆయనను గ్రామస్తులు డప్పు, బ్యాండు మేలాలతో స్వాగతం పలికారు. దర్గాకు చాదర్ సమర్పించిన శుభప్రద్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దర్గా నిర్వాహకులు గౌస్‌బాబా ఆయనను సాదరంగా ఆహ్వానించి పూలదండ, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం గంధం ఊరేగింపు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా, భక్తి శ్రద్ధలతో చేపట్టారు. ఈ సందర్భంగా శుభప్రద్ మాట్లాడుతూ అందరి కోర్కెలు తీర్చే దైవంగా భావించే జలాలుద్దీన్ సాహెబ్ దర్గా ఉర్సు ఉత్సవాలు కుల మతలాకతీ తంగా జరపుకోవడం హర్షనీయమన్నారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో లౌకికత్వానికి ప్రతీకగా తెలంగాణ నిలుస్తుందనడంలో అతిశయోక్తి లేదన్నారు. తాండూరు నియోజక వర్గ ప్రజలు అన్ని రంగాల్లో ముందుండాలని, సర్వం సుభిక్షంగా ఉండాలని ఆ అల్లాను ప్రార్థిస్తున్నట్లు శుభప్రద్ పటేల్ వెల్లడించారు. ఈ కార్యక్ర మంలో బండమీదిపల్లి గ్రామ సర్పంచ రాంచద్రమ్మలక్ష్మయ్య, శుభప్రద్ యువసేన నాయకులు భానుప్రసాద్, కుర్వబాబు, హరీష్, శ్రీశేలం, అంజి, విజయ్, నరేష్, సమీర్, సురేష్, అంజయ్య పాల్గొన్నారు.

## ఢిల్లీలో ఘనత చాటిన తాండూరు కంది


ఢిల్లీలో ప్రదర్శించిన తాండూరు కందిపప్పు

**తాండూరు, మార్చి 14, ప్రభాతవార్త :** దేశ రాజధాని ఢిల్లీలోని ప్రగతి మైదానంలో ఈ నెల 14నుండి 18 వరకు నిర్వహిస్తున్న 37వ అంతర్జాతీయ ఆహార ఉత్పత్తుల ప్రదర్శనలో ఇటీవల భౌగోళిక గుర్తింపు పొందిన తాండూరు కంది తన ఘనత చాటింది. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ ఆద్వర్యంలో భారీ ఎత్తున నిర్వహిస్తున్న కార్యక్రమంలో జిఐ గుర్తింపు పొందిన తాండూరు కందిని ప్రదర్శించేందకు ఆహ్వానం అందడం చాలా సంతోషంగా ఉందని తాండూరు వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ సుధారాణి అన్నారు. ఈ సందర్భంగా తాండూరు వ్యవసాయ పరిశోధన స్థానం నుండి ఇద్దరు రైతులను ఎంపిక చేసి ఢిల్లీకి పంపించడం జరిగిందని తెలిపారు. యాలాల ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షులు గుర్రాల శ్రీనివాస్‌రెడ్డి, షేర్ ఎన్జీఓ వ్యవస్థాపకులు మరాఠి నర్సింలు ఈ కార్యక్రమంలో పాల్గొని తాండూరు వ్యవసాయ పరిశోధన స్థానంలో ఉత్పత్తి అవుతున్న ఆర్గానిక్ కందిపప్పును ప్రదర్శించడం జరిగిందని వివరించారు. దేశ విదేశాల నుండి సుమారు 2000మంది ప్రతినిధులు పాల్గొన్న ప్రదర్శనలో తాండూరు కంది ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని డాక్టర్ సుధారాణి తెలిపారు.

## యోగాతో ఆస్కార్‌కు అభినందనలు

**ఆమనగల్లు, మార్చి14, ప్రభాతవార్త:** ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలోని నాటునాటు తెలుగు పాటకు ఒరిజినల్ కేటగిరీలో ఆస్కార్ అవార్డు రావడం గర్వంగా పేర్కొంటూ ఆమనగల్లు పట్టణ విద్యార్థులు యోగా భంగిమలో మూవీ టీంకు అభినందనలు తెలిపారు. పట్టణానికి చెందిన ఆమనగల్ గ్రామర్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు యోగా భంగిమతో ఆర్‌ఆర్‌ఆర్ ఆకారంలో నిలిచి ఆస్కార్ టీంకు అభినందనలు తెలిపారు. జై ఇండియా అంటూ నినాదాలు చేసి సందడి చేశారు.



ఆర్‌ఆర్‌ఆర్ ఆకారంలో నిలుచున్న యోగా విద్యార్థులు



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనిజంగయ్యయాదవ్, మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్

## వేసవిలో దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం దోహదం

**ఘట్‌కేసర్, మార్చి 14, ప్రభాతవార్త:** వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదం చేస్తాయని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ బస్‌టెర్మినల్ ఆవరణలో మంగళవారం మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ ఆధ్వర్యంలో జనచైతన్యసేవాసమితి సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆమె రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. గత 13 సంవత్సరాలుగా ఇక్కడ ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రం నిర్వహిస్తూ ప్రజల దాహార్తిని తీర్చుతున్నామని నిర్వహకులుతెలిపారు. బస్సు ప్రయాణికులు, పాదచారులు, వాహనదారులు వేసవిలో త్రాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఇక్కడ చలివేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని పేర్కొన్నారు. ఈసందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులను శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో కుశాయిగూడ సహాయ డిపో మేనేజర్ రజిత, కంట్రోలర్ అంజిరెడ్డి, కౌన్సిలర్లు కడుపొల్ల మల్లేశ్, బేతాల నర్సింగ్‌రావు, కుతాడి రవీందర్, మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, రాంమోహన్, జనచతైన్యసేవాసమితి కార్యదర్శి సార శ్రీనివాస్‌గౌడ్, సభ్యులు శశిభేగం, పొన్నయ్య, రాధాకృష్ణ, నాగభూషణం, శశిధరణ్, రాజు, ఖయ్యూం, గోపాల్, కుమార్, మున్నా, సంతోష్, ఆనంద్, వీరేందర్, జగదీష్, రాజు, సుధాకర్, యాదగిరి, ఫయిమ్, సురేశ్, నరేశ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు నాణ్యతగా చేపట్టాలి
### జడ్పీటిసి దశరథ్‌నాయక్



సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న జడ్పీటిసి

**కడ్తాల్,మార్చి 14 ప్రభాతవార్త :** కడ్తాల మండలంలో పలు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను నాణ్యతగా చేపట్టాలని కాంట్రాక్టర్లను కడ్తాల మండల జడ్పుటిసి జర్పుల దశరథ్ నాయక్ సూచించారు. సలార్పూర్ గ్రామంలో సిసి రోడ్డు పనులను స్థానిక నాయకులతో కలిసి జడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ పరిశీలించారు. జిల్లా పరిషత్ నిధుల నుండి రూ. 5 లక్షలతో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో ఎన్ఆర్జీఎస్ నిధుల నుండి రూ. 5 లక్షలతో చేపడుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్పీటిసి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కెసిఆర్ ప్రభుత్వం అహర్నిశలు పని చేస్తుందని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. అనంతరం సాలార్పూర్‌లోని ప్రైమరీ స్కూల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మన్ వెంకటేష్, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, రైతు కో ఆర్డినేటర్ వీరయ్య, నరసింహ, మాజీ ఎంపిపి సువాలి పంతునాయక్, ఎంపిటిసి ప్రియా రమేష్, సర్పంచ్ విజయలక్ష్మి శంకర్, మాజీ ఎంపిటిసిలు సాయిలు, వార్డు సభ్యులు బాబా, జగన్, శంకర్, శ్రీను, దాక్య, రాజు, నాయకులు పకీర, పాండు, శ్రీను, జైపాల్, పాపయ్య, పత్య, చందు, మోహన్, కుమార్, శ్రీధర్, నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## టిబి,బిపి,షుగర్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి



గోదుమకుంట గ్రామంలో పేదలకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్న జిల్లా వైద్యాధికారి శ్రీనివాస్,సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి

**కీసర,మార్చి14,ప్రభాతవార్తః** టిబి,బిపి,షుగర్ వాధ్యులపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా మెడికల్ అండ్ హెల్త్ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అన్నారు.మంగళవారం గోదుమకుంట గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలన్నారు.ప్రైవేటు ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ అసుపత్రులు పని చేస్తున్నాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి, ఎంపిటిసి మంచాల ప్రవీణ్‌కుమార్,పంచాయతీ కార్యదర్శి సురేష్‌రెడ్డి, మండల వైద్యాధికారి సరిత,డాక్టర్‌లు కృతిక,మెడికల్ ఆఫీసర్ రాంసింగ్, ఎంపిటిసి మంచాల కిరణ్‌జ్యోతి ప్రవీణ్‌కుమార్,ఉపసర్పంచ్ సోమని ఆంజనేయులు,వార్డు సభ్యులు పుట్ట బాలరాజుగౌడ్,చీర శేఖర్,చీర రజిత శ్రీ మహేష్,సామల ప్రేమ్‌నాథ్‌రెడ్డి,తాండూరి సంధ్య దశరథగౌడ్, నాచారం పద్మ యాదగిరిగౌడ్,మంచాల స్వరూప పెంటయ్య,జంగం శివలింగం గౌడ్,కో ఆప్షన్ సభ్యులు,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



ఉచిత వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న 2వ వార్డు కౌన్సిలర్ నాగాయపల్లి సుజాత శ్రీనివాస్

**కీసర,మార్చి14,ప్రభాతవార్తః**
ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని దమ్మాయిగూడ మున్సిపల్ 2వ వార్డు కౌన్సిలర్ నాగాయపల్లి సుజాత శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని రాజీవ్‌గృహకల్ప కాలనీలో రాంకీ ఫౌండేషన్ ఆద్వర్యంలో ఉచిత వైధ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ రాంకీ ఫౌండేషన్ ఆద్వర్యం లో బిపి,షుగర్‌లు చెక్ చేసి పేద ప్రజలకు ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందన్నారు. రాంకీ ఫౌండేషన్ ఆద్వర్యంలో ఇలాంటి ఉచిత వైద్య శిబరాలను పెట్టి పేద ప్రజలకు అండగా నిలవాలని కోరారు.ఈ సందర్భంగా రాంకీ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి నాగాయపల్లి శ్రీనివాస్, వార్డు అధ్యక్షులు కన్నయ్య,మైనారిటీ అద్యక్షులు ఎండి మోహినుద్దీన్, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు పకడ్బంధీ ఏర్పాట్లు

**నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదు**
**అరగంట ముందుగానే పరీక్షకేంద్రాలకు చేరుకోవాలి**
**తాండూరు కస్టోడియన్ మల్లినాథ్**



మీడియాతో మాట్లాడుతున్న తాండూరు కస్టోడియన్ మల్లినాథ్, కృష్ణయ్య

**తాండూరు, మార్చి 14, ప్రభాతవార్త :** ఇంటర్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాటు చేసినట్లు ఇంటర్మీడియట్ పరిక్షల నిర్వాహణ తాండూరు కస్టోడియన్‌లు మల్లినాథ్, కృష్ణయ్యలు వెళ్లడించారు. పరీక్ష కేంద్రానికి నిమిషం ఆలస్యమైనా అనుమతించేది లేదని స్పష్టం చేశారు. నేటి నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 9గంటల నుంచి 12గంటల వరకు పరీక్షలు కొనసాగనున్నా యి. అయితే, విద్యార్థులు అరంగంట ముందు గానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కస్టోడియన్‌లు మల్లినాథ్, కృష్ణయ్యలు సూచించారు. నిర్ణీత సమయానికి ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించడం కుదరదని తెలిపారు. ఇంటర్ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని తాండూరు పట్టణంలో 8పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో ఒకేషనల్ విద్యార్థుల కోసం రెండు పరీక్ష కేంద్రా లు, జనరల్ విద్యార్థులకు 6 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ఒకేషన్ విద్యార్థులకు సంబంధించి హైదరాబాద్ రోడ్డు మార్గంలోని టీఎంఆర్జెసీ, టీఎస్‌డబ్ల్యూఆర్ కళాశాలలను కేటాయించడం జరిగిందని, జనరల్ విద్యార్థులకు సంబం ధించి ప్రభుత్వ జూనియర్ కళాశాల రెండు కేంద్రాలు, సింధూ బాలికల జూనియర్ కళాశాల, అంబేద్కర్ ఒకేషనల్, సిద్దార్థ, చైతన్య కళాశాలల్లో పరిక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాలలో సుమారు 4800మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు వివరించారు. ఇంటర్ మొదటి సంవత్సరంకు సంబందించి జనరల్ 1700మంది విద్యార్థులు, ఒకేషనల్ 600 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం జనరల్ 1900మంది మిద్యార్థులు, ఒకేషనల్ 500మంది విద్యార్థులతో పాటు ప్రైవేటుగా మరో సుమారు 150మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు వెళ్లడించారు. అదేవిదంగా పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు తాగు నీరు, పర్నిచర్ వంటి అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, కెమెరాల సమక్షంలోనే ప్రశ్నా పత్రాలను ఓపెన్ చేయడం జరుగుందని అన్నారు. పరీక్ష కేంద్రానికి వచ్చే విద్యార్థులు, ఇన్విజిలేటర్లతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది సెల్‌ఫోన్, ఎలక్ట్రానిక్ పరికరాలతో వస్తే అనుమతించడం జరగదని స్పష్టం చేశారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో 144సెక్షన్ ఉంటుందని, పోలీసులు బందోబస్తు నిర్వహిస్తారని తెలిపారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న వీసీ రామచంద్రం తదితరులు

## ఏయూలో ఐసీఏసీఐఐ సదస్సుగోడపత్రిక ఆవిష్కరణ

**ఘట్‌కేసర్, మార్చి 14, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో మంగళవారం ఐసిఏసిఐఐ పోస్టర్‌ను ఆవిష్కరించారు. డిసెంబర్ 22, 23 తేదీలలో అనురాగ్ యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం, అంతరా ్జతీయ సాంకేతిక సంస్థ స్ప్రింజిర్‌ల సం యుక్త ఆధ్వర్యంలో 'అడ్వాన్సెస్ ఇన్ కంప్యుటేషనల్ ఇంటలిజెన్స్ అండ్ ఇన్ఫర్మాటిక్స్ (ఐసిఏసిఐఐ-2023) ' అంతర్జాతీయ సదస్సును నిర్వహించనున్నారు. ఈసందర్భంగా గోడపత్రికను ఏయూ ఉపకులపతి రామచంద్రం, డీన్లు విజయ్‌కుమార్, విష్ణుమూర్తిలు ఆవిష్కరించారు. డాటాసైన్స్, సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, హైపర్ఫార్మెన్స్ కంప్యూటింట్ ఇంటర్నెట్ ఆఫ్ తింగ్స్ తదితర అంశాలపై పరిశోధకులు,అధ్యాపకులు, సైంటిస్టులు తమ ఆవిష్కరణలను ఇతర నిపుణలతో పంచుకోవడానికి, మెరుగు పరచుకోవడానికి ఈసదస్సు ఒక అద్భుతమైన వేదికగా ఉపయోగపడుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కన్వీనర్ ఎం.శ్రీదేవి, కో-కన్వీనర్ బాలక్రిష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఇద్దరు గంజాయి విక్రేతల అరెస్టు
### గంజాయితోపాటు స్కూటీ, ఫోన్ స్వాధీనం



గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన నిందితులతో ఘట్‌కేసర్ ఎక్సైజ్ సీఐ. మల్లయ్య తదితరులు

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 14, ప్రభాత వార్త:** ఎండు గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్‌కు తరలించిన సంఘటన ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళ వారం చోటు చేసుకుంది. ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీసుల కథనం ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని యాంనంపేట్ జంక్షన్ వద్ద వాహనాలు ఆపి తనిఖీ చేస్తుండగా ఆక్టివా స్కూటీ ( టీఎస్ 05 ఎఫ్ఎన్ 4507 ) డిక్కీలోని సంచిలో దాదాపు ఒక కిలో 250 గ్రాముల ఎండు గంజాయిని ఇరువురు వ్యక్తులు ఉమేశ్, రాజాలు తరలిస్తూ పోలీసులకు పట్టుబడినట్లు తెలిపారు. దీంతో ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన ఇరువురిని పోలీసులు విచారించగా మన్నెం ఉమేశ్ ( 19 ) నల్గొండ జిల్లా కట్టాంగూర్ మండలంలోని అంబటివాగు గ్రామస్తుడిగా తెలిపారు. పట్టుబడిన మరొకరిలో బెల్లి రాజా ( 18 ) నల్గొండ జిల్లాలోని పానగల్లు గ్రామస్తుడిగా పోలీసులు పేర్కొన్నారు. వీరు ఇరువురు ఎండు గంజాయిని భద్రాచలం నుండి అక్రమంగా కొనుగోలు చేసి ఇక్కడికి తీసుకువచ్చి గంజాయి సేవించే యువకులకు అధిక ధరకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా ఘట్‌కేసర్ శివారులోని ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు గంజాయిని విక్రయిస్తున్నట్లు తెలిపారు. పట్టుబడిన నిందితుల నుండి కిలో 250 గ్రాముల ఎండు గంజాయితో పాటు హోండా ఆక్టివా స్కూటీ, రీయల్ మీ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన ఇరువురిపై ఎన్‌డీపీఎస్ యాక్టు ప్రకారం కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్లు ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ సీఐ. మల్లయ్య తెలిపారు. నిందితులను పట్టుకున్న వారిలో ఎస్సైలు పురుషోత్తం, శ్రావణితో పాటు పోలీస్ సిబ్బంది ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీసులు తెలిపారు.

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు : చీఫ్ సూపరింటెండెంట్

**పెద్దేముల్, మార్చి 14, ప్రభాతవార్త:** ఉదయం 9 గంటల తరువాత ఒక్క నిమిషం ఆలస్యమైన పరీక్ష సెంటర్‌లోకి అనుమతించబడదని ఇంటర్ పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ అన్వర్ తెలిపారు. మంగళవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలోఅన్వర్ మాట్లాడుతూ ఆయా కళాశాలల నుంచి ఇంటర్ పరీక్షలకు మొత్తము 338 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు సెల్ ఫోన్‌లు, ఎలక్ట్రానిక్ డిజిటల్ వాచ్‌లు పెట్టుకొని వస్తే అనుమతించబడదని అన్నారు. ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 4 వరకు ఇంటర్ పరీక్షలు సీసీ కెమెరాల నిఘాలో కొనసాగుతాయని అన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు ప్రశాంత వాతవరణంలో పరీక్షలు రాయాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**మేడ్చల్, మార్చి 14. ప్రభాతవార్త ః** రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మండలంలోని డబిల్‌పూర్ గ్రామంలో నివాసముంటున్న రమేష్ (55) హేర్ కటింగ్ షాప్ నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. మంగళవారం ఆయన బైక్‌పై నగరంలోని బొల్లారానికి వెళుతుండగా మండలంలోని అత్వెల్లి గ్రామం వద్ద 44వ జాతీయ రహదారిపై వెనుకనుండి లారీ వచ్చి డీ కొట్టింది. ఈ ప్రమాదంలో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మేడ్చల్ సీఐ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు.

## ఈ నెల 16వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలి

**మేడ్చల్, మార్చి 14. ప్రభాతవార్త ః** గురుకుల సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో అడ్మిషన్ కొరకు ఈ నెల 16వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని మేడ్చల్ సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శైలజ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 5వ తరగతిలో ప్రవేశము కొరకు అన్ని జిల్లాలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు రుసుము రూ. 100 లు, ధరఖాస్తు దారుని ఫోటో, ఆధార్‌కార్డు, ఫోన్ నెంబర్, చదువుకుంటున్న పాఠశాల నుండి సర్టిఫికెట్ ఉండాలని ఇతర వివరాలకు 9704550234 నంబరులో సంప్రదించాలని ఆమె కోరారు.




ఎంపిడిఓగా కెఎల్ వత్సలదేవి మండల పరిషత్‌లో బాధ్యతలు స్వీకరిస్తున్న దృశ్యం

## నూతన ఎంపిడిఓగా వత్సలదేవి ..బాధ్యతల స్వీకరణ

**శామీర్‌పేట, మార్చి 14, ప్రభాతవార్త**
మూడుచింతలపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగ (నూతన ఎంపిడిఓ) కెఎల్ వత్సలదేవి నియమితులై బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం మూడుచింతలపల్లి మండల పరిషత్ కార్యాలయంలో నూతన రెగ్యులర్ ఎంపిడిఓగా కెఎల్ వత్సలదేవి బాధ్యతలు స్వీకరించారు. ఇన్‌చార్జి ఎంపిడిఓగా వ్యవరించిన మండల ఎంపిఓ బి.రవి నుంచి ఆమె ఎంపిడిఓగా బాధ్యతలు (చార్జి) స్వీకరించారు. ఆమె డిప్యూటేషన్‌పై నగర జిహెచ్ఎంసిలో చందానగర్‌లో ప్రాజెక్టు అధికారిగ విధులు నిర్వహించారు. జిహెచ్ఎంసి నుంచి మూడుచింతలపల్లి రెగ్యులర్ ఎంపిడిఓగా బదిలీపై వచ్చారు. సుమారు 9సంవత్సరాల పాటు జిహెచ్ఎంసిలోనే డిప్యూటేషన్‌లో ఉండి విధులు నిర్వహించినట్లు వివరించారు. గతంలో అంతకు ముందుగ ఉమ్మడి మెదక్ జిల్లాలో పలు మండలాల్లో ఎంపిడిఓగా కెఎల్ వత్సలదేవి పనిచేశారు. అయితే మూడుచింతలపల్లి ఎంపిడిఓ పోస్టు ఖాళీగ ఉండటంతో ఆమె రెగ్యులర్ ఎంపిడిఓగా నియమితులై బాధ్యతలు స్వీకరించారు. ఇక ఇన్‌చార్జి ఎంపిడిఓగా విధులు నిర్వహించిన బి.రవి ఇక మండల ఎంపిఓగా బాధ్యతలు యధావిధిగా కొనసాగించనున్నారు. గతంలో ఉన్న ఎంపిడిఓ సువిధ పధోన్నతి పొంది బదిలీ కావటంతో ఆ తరువాత ఎంపిఓగా ఉన్న బి.రవి ఇన్‌చార్జి ఎంపిడిఓగా కొనసాగటం జరిగింది. ఇక మూడుచింతలపల్లి మండలానికి నూతన ఎంపిడిఓగా విచ్చేసి కెఎల్ వత్సలదేవి బాధ్యతలు స్వీకరించటం పలువురు స్వాగతించటం జరుగుతుంది. మూడుచింతలపల్లి మండలానికి ప్రత్యేకత ఉండటం, సిఎం కెసిఆర్ మూడుచింతలపల్లిని కొత్తగ మండలం ఏర్పాటు చేయటం, అంతకు ముందే సిఎం కెసిఆర్ ఐదు గ్రామాలను దత్తత తీసుకున్న గ్రామాలు ఉండటంతో అధికారులకు పనివత్తిడి కూడ కొంత వరకు ఎక్కువగానే ఉంటుందని చెప్పవచ్చు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో మూడుచింతలపల్లి మండలంపై జిల్లా అధికారుల ప్రత్యేక దృష్టి కూడ ఉంటుందని చెప్పవచ్చు.

## వరంగల్‌లో జరిగే ధర్నాకు తరలి వెళ్లిన ఉద్యోగులు



శామీర్‌పేట విద్యుత్ సబ్‌డివిజన్ ఆఫీస్ నుంచి వరంగల్‌లో జరిగే ధర్నాకు నినాదాలు చేసి తరలివెళ్లిన ఉద్యోగుల దృశ్యం

**శామీర్‌పేట, మార్చి 14, ప్రభాతవార్త**
విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం వరంగల్‌లో మంగళవారం జరిగే ధర్నాకు శామీర్‌పేట విద్యుత్ సబ్‌డివిజన్ పరిధిలోని ఉద్యోగులు అందరు వాహనాల్లో నినాదాలు చేస్తూ తరలివెళ్లారు. మంగళవారం ఉదయం శామీర్‌పేట పెద్ద చెరువుకట్ట మైసమ్మ అమ్మవారి ఆలయంలో పూజలు చేసి శామీర్‌పేట విద్యుత్ సబ్‌స్టేషన్ సబ్ డివిజన్ కార్యాలయం నుంచి ఉద్యోగులు అందరు పెద్ద ఎత్తున వరంగల్‌లో ఎన్‌పిడిసిఎల్ వద్ద జరిగే ధర్నాకు తరలివెళ్లారు. విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించటంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని వెంటనే స్పందించాలని వారు కోరుతూ వరంగల్‌లో జరిగే ధర్నాకు విద్యుత్ ఉద్యోగులు తరలివెళ్లారు.

## ఘనంగా శ్రీరేణుక ఎల్లమ్మ కల్యాణోత్సవం
### బోనాల సమర్పించిన తూంకుంట వాసులు



అమ్మవారిని దర్శించుకున్న కౌన్సిలర్ ఎద్దు లక్ష్మి, మాజీ సర్పంచు ఎద్దు నాగేశ్‌యాదవ్, పాల్గొన్న గౌడసంఘం సభ్యులు,భక్తులు

**శామీర్‌పేట, మార్చి 14, ప్రభాతవార్త**
తూంకుంటలో శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయం ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరిం చుకుని తూంకుంట గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ కల్యాణోత్సవం, బోనాల పండుగను నిర్వహించారు. మంగళవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ కేంద్రంలో శ్రీరేణుకా ఎల్లమ్మ అమ్మవారి పండుగను గౌడసంఘం సభ్యులు, గ్రామ ప్రజలు ఘనంగ జరుపుకున్నారు. శ్రీరేణుకా ఎల్లమ్మ అమ్మవారి కల్యాణోత్సవంను ఘనంగ నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి బోనాలు ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించారు. శ్రీరేణుకా ఎల్లమ్మ పండుగ సందర్భంగ భక్తులు భారీ సంఖ్యలో విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, 7వ వార్డు కౌన్సిలర్ ఎద్దు లక్ష్మి, మాజీ సర్పంచు ఎద్దు నాగేశ్‌యాదవ్, పలువురు ప్రజాప్రతినిధులు, గౌడసంఘం సభ్యులు టి.లింగంగౌడ్, టిఆర్ రవీందర్‌గౌడ్, పలువురు గౌడసంఘం పెద్దలు, సంఘం సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేద కుటుంబానికి మంత్రి మల్లారెడ్డి అండ



చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం చేస్తున్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి

**కీసర,మార్చి14,ప్రభాతవార్తః**
ప్రతి పేద కుటుంబానికి మంత్రి మల్లారెడ్డి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రమైన కీసర గ్రామంలో ఈ మధ్య కాలంలో చనిపోయిన మంత్రాల రాములమ్మ,మొరుగు శంకర్,మచ్చాని బాలయ్య,మచ్చాని శ్రావణ్‌కుమార్,తంగళ్లపల్లి లక్ష్మయ్య కుటుంబాలకు మంత్రి మల్లారెడ్డి ట్రస్టు ద్వారా ఒక్కొక్కరికి 5 వేల రూపాయల చొప్పున 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి తన సొంత నిధులతో పేద కుటుంబాలను ఆదుకోవడం జరుగుతుందన్నారు.ప్రతి పేద కుటుంబానికి మంత్రి మల్లారెడ్డి అండగా నిలబడుతానని హామీ ఇచ్చారన్నారు.ఈ మాజీ ఎంపిటిసిలు బెలిదె రమేష్‌గుప్తా,రామారం సుజాత,వార్డు సభ్యులు రామారం ప్రదీప్‌కుమార్,గ్రామశాఖ అధ్యక్షులు చినింగణి బాలరాజు,ప్రధాన కార్యదర్శి రాగుల గణేష్,యువత అధ్యక్షులు మెట్టు పరమేష్,ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన మహేష్,బిసి సెల్ అధ్యక్షులు మంత్రాల వెంకటేష్ నాయకులు శీలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి



ఫోటో కెఎస్ఆర్ః 3ః కంటి వెలుగును పరిశీలిస్తున్న 5వ వార్డు కౌన్సిలర్ కొత్త సురేఖ భాస్కర్‌గౌడ్

**కీసర,మార్చి14,ప్రభాతవార్తః**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ వినియోగించుకొని విజయవంతం చేయాలని దమ్మాయిగూడ మున్సిపల్ 5వ వార్డు కౌన్సిలర్ కొత్త సురేఖ భాస్కర్‌గౌడ్ అన్నారు.మంగళవారం మున్సిపల్ పరిధిలోని 5 వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమే పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పౌరులందరికి ఐ స్క్రీనింగ్ చేస్తారన్నారు. చూపు లోపాలను సరిదిద్దడానికి అవసరమైన అన్ని కేసులను ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేస్తారన్నారు.ఇతర కంటి సమస్యల అన్ని సేవలు ఉచితంగా అందిస్తారన్నారు.అవసరమున్న వారికి మందులు ఇస్తారన్నారు. తీవ్రమైన కంటి వ్యాధుల నివారణపై పౌరులకు అవగాహన కల్పిస్తారన్నారు. మండలంలోని పలు గ్రామాల్లోని పేద,మధ్య తరగతి ప్రజలకు కంటి పరీక్షలు 100 రోజులు పాటు నిర్వహించి మందులు, కంటి అద్దాలను అందజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ వెంకటేష్,నాయకులు కొత్త భాస్కర్‌గౌడ్, ప్రభు, బాలక్రిష్ణ,కాలనీ అధ్యక్షులు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాగారంలో బంగారు పుస్తేలు చోరీ

**కీసర,మార్చి14,ప్రభాతవార్తః** నాగారం మున్సిపాలిటీ పరిధిలో రాజ్‌సుఖ్‌నగర్ కాలనీలో పుస్తేలు దొంగతనం జరిగిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది.కీసర డిఐ బుక్యానాయక్ తెలిపిన వివరాల ప్రకారం రాజ్‌సుఖ్‌నగర్ కాలనీలో నివాసం ఉంటున్న బచ్చలి వినోద (30) తన పిల్లలను కాలనీలో ఉన్న పుడమి స్కూల్‌లో వదిలి ఇంటికి వెలుతుండగా హీరో హోండా వైక్ మీద గుర్తు తెలియని వ్యక్తి చోరి చేశాడు.వినోద మెడలో రోల్డుగోల్డు పుస్తేల తాడు ఉన్నప్పటికి దానికి సుమారు 7 గ్రాముల పుస్తేలు బంగారం ఉన్నాయి.వెంబడే మహిళ వినోద కేకలు వేయడంతో స్థానికులు 100 నంబర్‌కి డయల్ చేయడంతో సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు.ఈ కేసును కీసర పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మల్లన్న జాతరలో మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్, మార్చి 14. ప్రభాతవార్త ః** మేడ్చల్ మున్సిపాలిటిలో మంగళవారం నిర్వహించిన శ్రీ భ్రమరాంభిక మల్లికార్జున్ స్వామి కళ్యానోత్సవంలో కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులతో కలిసి స్వామి వారికి అభిషేకం జరిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్, మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



స్వామి వారిని దర్శించుకున్న కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి